# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 164 గుంటూరు, సోమవారం 23- 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



# ఏమిటీ 'నగ్న' రాజకీయం!

**మీరట్, ఫిబ్రవరి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేశ రాజధానిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఇండియా కృత్రిమ మేధ (ఏఐ) ఇంపాక్ట్ సదస్సు విజయవంతం కావడం కాంగ్రెస్ సహించలేక పోతోందని ప్రధాని మోదీ అన్నారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కొందరు ఆ సదస్సు వద్ద చొక్కాలు విప్పి హల్‌చల్ చేయడంపై మండి పడ్డారు. కాంగ్రెస్ మురికి, నగ్న రాజకీయా లు చేస్తోందని ధ్వజమెత్తారు. ఇప్పటికే ఆ పార్టీ నిస్సి గ్గగా మారిందని.. ఇంకా చొక్కాలు విప్పాల్సిన అవసరం ఏముందని ఎద్దేవాచేశారు. ఆదివారం ఆయన యూపీలోని మీరట్‌లో నమో భారత్ రైలును, విస్తరించిన మెట్రో రైలును, రూ.12,930 కోట్లతో పూర్తిచేసిన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కాంగట?స్రపై విరుచుకుపడ్డారు. 'ఏఐ సదస్సు వద్ద కాంగ్రెస్ నిరసన.. ఆ పురాతన పార్టీ సైద్ధాంతిక దివాలాకోరుతనానికి, పతనానికి నిదర్శనం. సొంత దేశాన్నే అప్రతిష్ఠ పాల్జేస్తోంది. కాంగ్రెస్ నేతలు నన్ను ద్వేషిస్తున్నారు. నాకు సమాధి తవ్వాలనుకుంటున్నారు. చివరకు నా తల్లిని అవమానించేందుకూ వెనుకాడడం లేదు. కానీ, ఏఐ సదస్సు బీజేపీ కార్యక్రమం కాదని వారు గుర్తుంచుకోవలసింది. ఇది జాతీయ కార్యక్రమం. కాంగ్రెస్ సభ్యత మరచి వ్యవహ రించింది. అన్ని హద్దులూ దాటేసింది. వారి ప్రవర్తనను దేశం మొత్తం తీవ్రంగా ఖండిస్తోంది. ఈ ఘటనకు సిగ్గుపడాల్సింది పోయి.. దేశాన్ని అవమానించినవారిని హీరోలుగా చిత్రిస్తోంది' అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ కార్యకర్తల తీరును ఖండించిన ప్రతిపక్షాలకు ధన్యవాదాలు తెలిపారు. అవి జాతీయాభిమానం, సత్యం వైపు నిలిచాయని కొనియాడారు. ఒక్క కాంగ్రెస్ నేతలు మాత్రమే ఇలాంటి నిరసనకు దిగారని.. దాని మిత్రపక్షాలైన టీఎంసీ, డీఎంకే, బీఎస్పీ, నేషనల్ కాన్ఫరెన్స్ వంటి పార్టీలకు ప్రమేయం లేదని చెప్పారు. ఈ సందర్భంగా మీడియాకు ఓ సూచన చేశారు. 'ప్రతిపక్షంపై మోదీ విరుచుకుపడ్డారు' వంటి శీర్షికలు పెట్టొద్దని.. తద్వారా కాంగట?స్రను కాపాడే ప్రయత్నం చేయొద్దని కోరారు.

**పార్లమెంటును అడ్డుకుంటున్నారు..**

హద్దూ అదుపూలేని, ఉన్మాద కాంగ్రెస్ నేతలు దేశాన్ని నాశనం చేయాలని చూస్తున్నారని మోదీ ధ్వజమెత్తారు. 'ఆ పార్టీ పార్లమెంటును స్తంభింపజేస్తోంది. ఈ నెల మొదటివారంలో లోక్‌సభలో ప్రధాని కుర్చీని కాంగ్రెస్ ఎంపీలు చుట్టుముట్టారు. ఆ పార్టీ నేతలు సభలో మాట్లాడరు.. మిత్రపక్షాలనూ మాట్లాడనివ్వడం లేదు. పార్లమెంటును అడ్డుకోవడం వల్ల కాంగ్రెస్ మిత్రులే ఎక్కువగా ఇబ్బందిపడుతున్నారు. కాంగ్రెస్ ఈ దేశానికి భారంగా మారింది. ప్రధాని కుర్చీలో కూర్చోవాలనుకుంటే మొదట ప్రజల హృదయాలను గెలవాలి. ఆ కుర్చీని ఆక్రమించు కోవడానికి మహిళా ఎంపీలను పంపితే మీరు ప్రధాని కాలేరు' అని మోదీ ఎద్దేవా చేశారు.

# తపాలశాఖ సేవలను మరువలేం



**ఫిబ్రవరి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** గుంటూరు , గ్రామీణ డాక్ సేవక్‌కు 150 సంవత్సరాల చరిత్ర ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. టెక్నాలజీ ఎంత వచ్చినా.. ఏఐ వినియోగం పెరిగినా.. గ్రామీణ డాక్ సేవల ప్రయోజనాలు అత్యంత కీలకమని తెలిపారు. ఒకప్పుడు తపాలాశాఖ ద్వారానే ఆర్థిక లావాదేవీలు, దరఖాస్తులు తదితర కార్యకలాపాలు జరిగేవని పేర్కొన్నారు. ఇవాళ(ఆదివారం) సత్యసాయి ఆధ్యాత్మిక సిటీలో 'గ్రామీణ డాక్ సేవక్' సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో పోస్టల్ సదస్సు జరిగింది.

**మాధవరావు సింధియాతో ప్రత్యేక అనుబంధం..**

ఉత్తమ గ్రామీణ డాక్ సేవక్‌లకు అతిథులు అవార్డుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. తమ చిన్నప్పుడు అన్నింటికీ పోస్ట్‌మ్యాన్‌పైనే ఆధారపడే వాళ్లమని చెప్పుకొచ్చారు. తాము చదువుకునేటప్పుడు తపాలాశాఖ అందించిన సేవలు మరిచిపోలేమని అన్నారు. దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహార్ వాజ్‌పేయి హయాంలో గ్వాలియర్ రాజమాతతో కలిసి పనిచేశామని ప్రస్తావించారు. మాధవరావు సింధియాతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు.

**టెక్నాలజీని ప్రమోట్ చేస్తా..**

గాజువాకలో ఒక ప్రాంతానికి సింధియా పేరు ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆనాడు వేసిన పునాది వల్లే హైదరాబాద్ గొప్ప నగరంగా మారిందని ఉద్ఘాటించారు. తానెప్పుడూ టెక్నాలజీని ప్రమోట్ చేస్తానని స్పష్టం చేశారు. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయ రాష్ట్రం తెలంగాణ అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌ను



ఐటీ హబ్‌గా మార్చేందుకు ఎంతో కృషి చేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**తపాలా వ్యవస్థపై ఇంకా విశ్వాసం ఉంది: జ్యోతిరాదిత్య**

తపాలా వ్యవస్థపై గ్రామ ప్రజలకు ఇంకా విశ్వాసం ఉందని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య తెలిపారు. గ్రామపెద్ద, డాక్ సేవక్‌ను గ్రామీణులు ఎప్పటికీ మరిచిపోలేరని అన్నారు. ఎంపీ, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో గ్రామీణ డాక్ సేవక్ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. గ్రామీణ డాక్ సేవక్‌లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామీణ డాక్ సేవక్‌ల సేవలు మరిచిపోలేమని జ్యోతిరాదిత్య పేర్కొన్నారు.

**పార్సిల్, ఈ కామర్స్ విభాగంలో తపాలాశాఖ పోటీపడాలి: పెమ్మసాని**

ఎంత కష్టపడితే అంత సంపాదించుకునే అవకాశం జీడీఎస్‌లో ఉందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. మార్పును అందిపుచ్చుకోలేని ఏ సంస్థా మనుగడ సాధించలేదని చెప్పుకొచ్చారు. పార్సిల్, ఈ కామర్స్ విభాగంలో తపాలాశాఖ పోటీపడాలని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# డిప్యూటీ సీఎం వరాల జల్లు,

## రూ. 6 కోట్లతో అభివృద్ధి పనులు



**ఫిబ్రవరి 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇంటి పేరుతో ఉన్న నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలంలోని కొణిదెల గ్రామం రూపు రేఖలు మారుతున్నాయి. గతంలో ఇచ్చిన మాట మేరకు గ్రామాన్ని అన్ని రంగాల్లోనూ పవన్ అభివృద్ధి చేస్తున్నారు. మాటలకే పరిమితం కాకుండా, తన ఇంటి పేరుతో ఉన్న ఈ గ్రామాన్ని దత్తత తీసుకుని.. అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల సమయంలో పవన్ కర్నూలు జిల్లా పర్యటనలో ఉండగా కొణిదెల గ్రామస్థులు కొందరు తమ గ్రామాన్ని దత్తత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు పవన్ సానుకూలంగా స్పందించారు. గతేడాది నందికొట్కూరు నియోజకవర్గ పర్యటనకు వెళ్లిన పవన్.. కొణిదెల అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.50 లక్షల విరాళం అందించారు. జిల్లా అధికారుల సూచన మేరకు ఆ నిధులతో 90 వేల లీటర్ల సామర్థ్యం ఉన్న ఓవర్‌హెడ్ నీటి ట్యాంకు నిర్మించారు. తాజాగా.. ఆ ట్యాంకు ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. చాలా ఏళ్లుగా గ్రామస్తులు నీటి సమస్యతో బాధపడతుండగా.. తాజాగా ఆ సమస్యకు చెక్ పడింది. ఇదే కాకుండా.. స్థానిక జిల్లా పరిషత్తు స్కూలు నుంచి పగిడ్యాల మండల పరిధిలోని లక్ష్మాపురం వరకు దాదాపు 5 కి.మీ. మేర బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.4 కోటు విడుదల చేశారు. ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి గ్రామం వరకు రోడ్డు పునరుద్ధరణకు మరో రూ.45 లక్షలు మంజూరు చేయించారు. కొణిదెల గ్రామానికి పల్లె పండుగ 1.0 పథకంలో భాగంగా రూ.20 లక్షలకు పైగా వెచ్చించి 3 అంతర్గత రోడ్లు నిర్మించారు. పల్లె పండుగ 2.0 పథకంలో మరో రూ.45 లక్షలతో చేపట్టిన 7 సీసీ రోడ్ల పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయి. కొణిదెల గ్రామస్థుల అభ్యర్థన మేరకు 4 గోకులాలు, గృహ నిర్మాణశాఖ సహకారంతో 19 ఇళ్లు, ప్రత్యేకంగా నీటితొట్టెలు నిర్మించారు. ఇక జాతీయ ఉపాధి హామీ పథకం కింద రైతుల కోసం 49 ఫీడర్ ఛానళ్లు అభివృద్ధి చేయటంతో పాటు రెండు చిన్న కాలువల పునరుద్ధరణ, 3 కమ్యూనిటీ చెక్‌డ్యాంలు సైతం బాగు చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇలా పవన్ వరాలతో గ్రామం రూపురేఖలు పూర్తిగా మారుతున్నాయి.



# అభివృద్ధి పరుగు

**ప్రజలందరికీ సంక్షేమం అందిస్తున్నాం: సీఎం**

**గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి**

**ప్రజారాజధాని అమరావతినీ పూర్తిచేసి రాష్ట్ర ప్రజలకు కానుకగా ఇస్తాం**

**కేంద్ర, రాష్ట్రాలు చేసే మంచిని గ్రామీణ డాక్ సేవకులే జనంలోకి తీసుకెళ్లాలి**

**తపాలా సేవలకు సాటి లేదు**

**గుంటూరు సమ్మేళనంలో సీఎం చంద్రబాబు**

**క్రైమ్ కౌంటర్ న్యూస్):** గుంటూరు, ఫిబ్రవరి 22 సంక్షేమాన్ని రాష్ట్ర ప్రజలందరికీ అందిస్తున్నామని.. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజలకు అందే సంక్షేమంలో 33 శాతం తపాలా శాఖ ద్వారానే అందుతున్నట్లు చెబుతున్నారని.. ఈ నిజాలన్నీ జనాలకు తెలియాల్సి ఉందని చెప్పారు. కేంద్ర, రాష్ట్రాలు చేసే మంచిని గ్రామీణ డాక్ సేవక్ (గ్రామీణ తపాలా సేవకులు-జీడీఎ?స)లే వారికి చేర్చాలన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో వారు భాగం కావాలని పిలుపిచ్చారు. ఆదివారం గుంటూరు శివారులో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ

2లో

# అభివృద్ధి పరుగు

డాక్ సేవక్ సమ్మేళనానికి సీఎం, కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చంద్రబాబు మాట్లాడుతూ.. టెక్నాలజీ ఎంత పెరిగినా.. ఎన్ని ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినా జీడీఎస్‌లను మించి ఎవరూ నిర్వర్తించలేరని స్పష్టంచేశారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్‌సిక్స్ హామీలు సూపర్ సక్సెస్ అయ్యాయంటే అందుకు కారణం వారేనన్నారు. తపాలా సేవలకు ప్రత్యామ్నాయం లేదని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వ పెద్దలు పోలవరం ప్రాజెక్టును గోదావరిలో కలిపేశారని.. కానీ తాము 2027 గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేసి జాతికి కానుకగా ఇస్తామన్నారు.'దేవతల రాజధాని అమరావతిని శ్మశానమన్నారు. కానీ నేడది ప్రజా రాజధాని. దానిని పూర్తిచేసి రాష్ట్ర ప్రజలకు కానుకగా ఇస్తాం! కేంద్ర సహకారంతో విశాఖ స్టీల్‌ను లాభాల బాటలో పెట్టాం' అని తెలిపారు. జీడీఎస్ ఉద్యోగులకు ప్రత్యేక డ్రెస్‌కోడ్ ఇచ్చి, ప్రత్యేక గౌరవం కల్పించేందుకు సింధియా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. 'ఎన్ని యంత్రాలు వచ్చినా, కృత్రిమ మేధ ఎంత వచ్చినా.. మానవీయ స్పర్శతో పనిచేయడం సమర్థులైన జీడీఎ?సలకే సాధ్యం. వారికి విద్యుత్ సైకిళ్లు ఇవ్వాలని సింధియా యోచించడం హర్షణీయం. ఏపీ నుంచే దానిని ప్రారంభించాలని.. రాష్ట్రంలోని 17 వేల మందికి విద్యుత్ సైకిళ్లు ఇవ్వాలని కోరుతున్నాను' అని తెలిపారు.

పాత రోజులు గుర్తొస్తున్నాయి..

'ఈ సభలో జీడీఎస్‌లను చూస్తుంటే పాత రోజులు గుర్తొస్తున్నాయి. మేం చదువుకునే రోజుల్లో పోస్టుమ్యాన్‌పైనే ఆధారపడేవాళ్లం.. ఎప్పుడు లెటర్ వస్తుందా.. మనీ ఆర్డర్ వస్తుందా అని ఎదురుచూసేవాళ్లం. ఇప్పుడు ప్రతిచేతిలో మొబైల్ సేవలు అందుబాటులో ఉన్నాయి. అయినా తపాలా శాఖకు ప్రత్యామ్నాయం లేదు' అని సీఎం చెప్పారు. రాష్ట్రంలో 9,100 పోస్టాఫీసుల్లో 17 వేల మంది జీడీఎస్‌లు సేవలు అందిస్తున్నారని తెలిపారు.

యూత్ కాంగ్రెస్ తీరును ఖండించాలి

'ప్రపంచం గర్వించదగ్గ స్థాయిలో ఢిల్లీలో ఏఐ సదస్సు జరిగింది. 80 దేశాలు పాల్గొన్నాయి. వ్యవసాయం, ఆరోగ్యం, పాడి పరిశ్రమరంగంలో మనం చేస్తున్న ఏఐ అన్వయంపై ఆ దేశాలు ఆశ్చర్యపోయాయి. అలాంటి కార్యక్రమం వద్ద దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన చేయడం సరికాదు' అని చంద్రబాబు అన్నారు. అక్కడ అర్ధనగ్న ప్రదర్శనతో దేశం పరువు తీశారని ధ్వజమెత్తారు.

భారత మాతకు జీడీఎస్‌లే గుండెకాయ: సింధియా

'తెలుగు సినిమా పుష్పలో ఒక ఫేమస్ డైలాగ్ ఉంది.. అది.. 'తగ్గేదే లే!'.. ప్రకాశం నుంచి ఢిల్లీకైనా.. తెనాలి నుంచి ముంబైకైనా, ప్రపంచ దేశాలకైనా నెల్లూరు రొయ్యలు.. గుంటూరు కారం యూరప్, యూఎస్, పశ్చిమాసియాకైనా.. ఎక్కడి నుంచి ఎక్కడికైనా.. గ్రామీణ డాక్ సేవకులు తగ్గేదే లే! ఎండ, వర్షం, చలి, మంచు కొండలు, ఏ వాతావరణం అయినా, ఏ ప్రాంతమైనా కనిపించేది గ్రామీణ డాక్ సేవకులే!' అని సింధియా అన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబుతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని చెప్పారు. 'జీడీఎస్‌లు భారత మాతకు గొప్ప ఆభరణాలు. వారితో నాకు 2007నుంచీ సంబంధబాంధవ్యాలు ఉన్నాయి. అప్పుడు కేంద్ర సహాయ మంత్రిగా ఉండి, పట్టుబట్టి వారికి గొడుగు, షూ, సైకిల్ అలవెన్సులు ఏర్పాటు చేశాం. కేంద్రీయ విద్యాలయాల్లో వారి పిల్లలకు ప్రవేశాలు కల్పించాం' అని చెప్పారు. టెక్నాలజీని పోస్టల్ సేవలకు జోడిస్తామని.. సేవలను మరింత మెరుగుపరుస్తూ 'ముందుకే వెళ్తాం' అని సింధియా మరో తెలుగు పంచ్ డైలాగ్ వదిలారు. పెమ్మసాని మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 7 శాతం వృద్ధి రేటు ఉన్న సమయంలో ఏపీని దేశానికే ఆదర్శంగా నిలుపుతూ.. 14 శాతం వృద్ధి సాధించిన జీడీఎ?సలకు శుభాకాంక్షలు తెలిపారు.

పోస్ట్‌మాస్టర్లకు సన్మానంతొలుత చిత్తూరు, కర్నూలు, విశాఖపట్నం, కడప డివిజన్, కర్నూలు రీజియన్‌ల నుంచి 10 మంది జీడీఎస్ బ్రాంచ్ పోస్టు మాస్టర్, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లను సింధియా, చంద్రబాబు సన్మానించారు. వారికి జ్ఞాపికలు అందించారు. సింధియా ఉత్తమ సేవకులకు స్వయంగా కోట్లు తొడిగి, గుండీలుపెట్టి వారిని ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్, గళ్లా మాధవి, బి.రామాంజనేయులు, చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సింధియా.. సింధియాను సందర్శించాలి: చంద్రబాబు

సింధియా కుటుంబంతో తన అనుబంధం దశాబ్దాలుగా కొనసాగుతోందని చెప్పారు. 'రాజమాత వసుంధరరాజె సింధియాతో కలిసి పనిచేశాను. ఎన్టీఆర్ అంటే ఆమె ఎంతో అభిమానంగా ఉండేవారు. సింధియా తండ్రి మాధవరావు సింధియాతోనూ పనిచేశాను. వారిది రాజకుటుంబమైనా చాలా సాధారణ వ్యక్తిలా ఉండేవారు. వినయ సంపన్నుడు. సింధియా పూర్వీకులు వందేళ్లక్రితం షిప్ బిల్డింగ్ యూనిట్ నిర్మించిన సింధియా అనే తీర గ్రామం నేడు గాజువాకలో ఉంది. త్వరలోనే ఆ గ్రామాన్ని జ్యోతిరాదిత్య సందర్శించాలని కోరుకుంటున్నా' అని తెలిపారు. కేంద్రమంత్రి స్పందిస్తూ.. విశాఖలో ఆ ప్రదేశం ఇప్పటికీ సింధియాగా విరాజిల్లుతుండడం తమ అనుబంధానికి నిదర్శనమన్నారు.

## హెరిటేజ్‌పై వైసీపీ దుష్ప్రచారం



అత్యంత నీచమైన పాపం చేసి ఎదురుదాడి.. హిందూ దేవుళ్లపై జగన్‌కు విశ్వాసం లేదు

స్వామి ఆగ్రహానికి గురైతే వైసీపీకి భవిష్యత్తు ఉండదు


తిరుమల ఊసెత్తే అర్హత జగన్‌కు లేదు

టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేల ఆగ్రహం

హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్న వైసీపీ: బొలిశెట్టి

3లో

## అద్దంకిలో ఒక సంవత్సరంలో ఇదే జరగబోతుందా?



**(సతీష్ గ్రౌండ్ రిపోర్టర్)** అద్దంకి నియోజకవర్గం అనగానే మొదటి నుంచి రాజకీయానికి అడ్డాగా మారింది. ఆది నుంచి నియోజకవర్గ రాజకీయం రాష్ట్రంలోనే చర్చగా ఉండేది. ఉత్కంఠ పోరుకు కేరాఫ్ గా ఉండేది. అయితే 2024 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ ప్రస్తుత మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను ఢీకొట్టేందుకు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన హనిమి రెడ్డికి టికెట్ ఇచ్చింది. హనిమిరెడ్డి కార్యకర్తలకు దగ్గర కాలేకపోవడం, పార్టీకి బలమైన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఓట్లతోపాటు రెడ్డి సామాజిక వర్గం ఓట్లు కూడా ఆయనకు అండగా లేకపోవడంతో సరైన పోటీ ఇవ్వలేక రవికుమార్ రాజకీయ చతురత ముందు తట్టుకోలేక ఓటమి చెందాడు. ఓటమి తర్వాత ఆయన అడపాదడపా విముఖంగానే కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం అనూహ్యంగా జగన్మోహన్ రెడ్డి హనిమిరెడ్డిని తప్పించి ఆయన స్థానంలో పల్నాడు జిల్లా కు చెందిన కమ్మ సామాజి వర్గం నేత అయిన డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ కు ఇంచార్జ్ బాధ్యతలు అప్పజెప్పాడు. అశోక్ కుమార్ రాకతో అయిన వైసిపి అద్దంకిలో బలపడుతుందని క్యాడర్ అంతా ఊహించారు. అయితే అశోక్ కుమార్ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వటం లేదని ఆ పార్టీ నాయకులతోపాటు కార్యకర్తలే వాపోతున్నారు. గతం కంటే ఇంకా అద్దంకిలో వైసిపి బలహీన పడుతుందని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతవరకు మండలాల్లో పార్టీ కార్యక్రమాలు నిర్వహించింది లేదని వారు వాపోతున్నారు. ఇది ఇలా ఉండగా సంతమాగులూరు, బల్లికురవ మండలాలు బలంగానే ఉన్నప్పటికీ ప్రధానంగా కొరిశపాడు, పంగులూరు, అద్దంకి మండలాలు బలహీనంగా ఉన్నాయని అక్కడ ఉన్న కార్యకర్తలే ఆరోపిస్తున్నారు. కనీసం పార్టీ కార్యక్రమాలకు తమకు పిలుపు ఉండటం లేదని గ్రామ నాయకులు కలుపుకొని పోవటం లేదని కార్యకర్తలు మదన పడుతున్నారు. నాయకులు పట్టించుకోవటం లేదని ఏ కరువు పెడుతున్నారు. మండలాలలో వైసిపి ఓటింగ్ పటిష్టంగా ఉన్నప్పటికీ నాయకత్వం లోపం ఉందని వారు ఆరోపిస్తున్నారు. ఈ పరిణామాలలో ఇక్కడే ఊహించని వార్త నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది. సంవత్సరం తర్వాత జగన్ పాదయాత్ర నాటికి సీనియర్ నేత, రాజకీయ ఉద్దండుడు మాజీ ఎమ్మెల్యే కరణం బలరాం, లేదా ఆయన కుమారుడు కరణం వెంకటేష్ అద్దంకి వస్తున్నాడనే వార్త ప్రస్తుతం రాజకీయ వర్గాలలో ఆసక్తి రేపుతుంది. అయితే జగన్ ముందస్తు ప్లాన్ ప్రకారం ముందు అశోక్ కుమార్ ను పంపించి ఆ తర్వాత పాదయాత్ర నాటికి బలరాం లేదా ఆయన కుమారుడు వెంకటేష్ ను రంగంలోకి దించేందుకు వ్యూహరచన చేశాడని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అద్దంకిలో అశోక్ కుమార్ ఉంటాడా? లేక చక్కెరలు కొడుతున్న వార్త ప్రకారం బలరాం లేదా ఆయన కుమారుడు అద్దంకి రానున్నారా అనేది కార్యకర్తల్లో అగమ్యకు గోచరంగా మారింది. ఏది ఏమైనా కార్యకర్తలకు క్లారిటీ కావాలంటే ఒక సంవత్సరం ఆగాల్సిందే

## పులిమెల వారి పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని పిన్నెల్లి రమా





**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం,ముటుకూరు గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన పులిమెల చంద్రయ్యా కుమార్తె రేష్మ,అనన్య కుమార్తెల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమా మరియు వైఎస్ఆర్సిపి దుర్గి మండలం అధ్యక్షుడు ఉన్నం వెంకటేశ్వర్లు (పెద్దబ్బాయి), శ్రీనివాసరెడ్డి,పల్నాడు జిల్లా యస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్,మాచర్ల 8వ వార్డు కౌన్సిలర్ మందా సంతోషరావు,బూడిద సైదులు,కొటిరెడ్డి, అనంతరవమ్మ, పల్నాడు జిల్లా యస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిమెల మాణిక్యం,గ్రామ వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు రామిశెట్టి బాబురావు,లింగా గురవయ్య,గొంది చంద్రరావు,కొమ్ము బొంగురు,మాచర్ల నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కె.మధు, దుర్గి మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచర్ల యేసయ్య,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మాచర్ల మైఖేలు,రాయపాటి మాణిక్యరావు,దుర్గి మండల,పులిమెల అన్నారావు,పులిమేల దాస్,పులిమేల ప్రసాద్,ఏరువ నాగేశ్వరరావు,పులిమెల చంద్రం,పులిమెల మహేష్,, ప్రవీణ,టి.మధు,బుజ్జి, ఆంధ్రయ్య,యం.సాగర్ బాబు,యం జగన్,మరియు వైఎస్ఆర్సిపి నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పేద పిల్లలకు స్కాలర్షిప్ పని చేసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** గుంటూరులోని జెకెసి కాలేజ్ ఆడిటోరియంలో కొండవీటి పాపయ్య చిన్నమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు నరసింహారావు మరియు మనవళ్లు పాపారావు, కిషోర్ ల ఆధ్వర్యంలో జరిగిన పేద పిల్లలకు స్కాలర్షిప్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర , పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సోషల్ యాక్టివిస్ట్ గుంజ గంగారావు, మరియు పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి ఏలూరు జిల్లా రజక మహాసభ డిమాండ్

**క్రైమ్ కౌంటర్ న్యూస్):** నూజివీడు, ఫిబ్రవరి 22 రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేలా కూటమి ప్రభుత్వం కేంద్రాన్ని ఒప్పించాలని ఏలూరు జిల్లా రజక మహాసభ విజ్ఞప్తి చేసింది. ఆదివారం ఏలూరు జిల్లా నూజివీడులో జరిగిన జిల్లా రజక ఆత్మీయ మహాసభలో పాల్గొన్న రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి ఈ మేరకు విన్నవించారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ టీడీపీకి బీసీలతో ఉన్న అనుబంధం ఎవరూ విడదీయలేదని పేర్కొంటూ.. గతంలోనే టీడీపీ హయాంలో.. రజకులను ఎస్సీల జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు గుర్తుచేశారు. జగన్ పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరగగా కూటమి పాలనలో బీసీలకు జరుగుతున్న మేళ్లను బీసీ వర్గాలు గమనించాలన్నారు. కూటమి ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షిస్తోందని, దీని వల్ల యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగవుతాయన్నారు. అయితే, విధ్వంసం తప్ప అభివృద్ధి చేయడం చేతకాని జగన్ ఈ ఫలాలు మనకు దక్కనీయకుండా గోబెల్స్ ప్రచారాలు చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనించి కూటమి ప్రభుత్వానికి భవిష్యత్‌లో కూడా అండగా ఉండాలని మంత్రి కోరారు.



# బాలమర్రు గ్రామంలో బాలల పార్లమెంట్ ప్రమాణ స్వీకారం





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** క్రోసూరు మండలం బాలమర్రు గ్రామంలో బాబు జగ్జీవన్ రావ్ బాలల పార్లమెంట్ సభ్యులకి ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి తండు లక్ష్మణ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో బాధ్యత గా ఉంటూ సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు అదేవిధంగా చిన్న వయసు నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ యాంటో మాట్లాడుతూ పిల్లలు చిన్న వయసు నుండే పెద్దలపట్ల గౌరవం మర్యాద అనే విషయాలు పార్లమెంట్ పిల్లలకు తెలియజేయడం జరుగుతుందన్నారు పిల్లలు భవిష్యత్తులో మంచి వ్యక్తులుగా రాణిచాలంటే ఇప్పటినుంచే వారికి హక్కులు బాధ్యతలు గురించి తెలియజేయాలన్నారు. గ్రామాల్లో పిల్లలకి పార్లమెంటు ఏర్పాటు చేసి వారికి విద్య మీద బాలల సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణ వారి భావాలను వ్యక్తపరిచే విధంగా పిల్లల్ని సంసిద్ధం చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వప్న రాణి మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు ఎలాంటి అనారోగ్య సమస్య ఉన్న ఆరోగ్య కేంద్రం కొచ్చి వెంటనే పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ ,సమస్త సిబ్బంది బత్తుల బాబు ,బ్యూ లా, పిల్లల తల్లిదండ్రులు అనిత, లింగయ్య ,మరియు చంద్రలేఖ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కమ్మ కాపు మధ్య చిచ్చు పెట్టడమే రాంబాబు లక్ష్యం రాయపాటి అమృతరావు



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు గుంటూరు జిల్లా :** అన్న దమ్ములా కలిసి ఉన్న కాపు కమ్మ సోదరల కులాల మధ్య చిచ్చు పెట్టడమే అంబటి రాంబాబు లక్ష్యం అని రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు రాయపాటి అమృతరావు ఆదివారం అన్నారు . ఈ సందర్బంగా రాయపాటి అమృతరావు మాట్లాడుతూఆ రోజు సమారు 2,000 మంది అక్కడికి స్వచందంగా వస్తే అందరిని కూలానికి అంటగట్టడం ఎంత వరకు సమంజసము అని అన్నారు.నువ్వ గతంలో మా కాపు సోదరలు గురించి ఏమి మాట్లాడేవో మరచిపొయా రాంబాబు మా అన్నలైన కాపు సోదరులను ఏవిధంగా పోలిచావో ఈ సమాజం ఎప్పటికి మరిచిపోదు. మందు త్రాగాటానికి, మాంసం తింటానికి తప్ప దేనికి కాపు కమ్మ సోదరలు పనికిరారు అని నువ్వ అన్నది నిజం కాదా.ఒక కాపుగా పుట్టినందుకు సిగ్గుపడుతున్నావు అన్నది నువ్వ కదా అని తెలియజేసారు.ఇప్పుడు నీవు సైకో జగన్ ఆదేశాలు మేరకు అన్నదమ్ముల కలిసి ఉన్న కాపు కమ్మ మధ్య నువ్వ తగాద పెట్టాలి అనుకొవుడం మంచి పద్దతి కాదు రాంబాబు అని తెలియజేసారు.నువ్వ ఎన్ని కుతంత్రాలు చేసిన కుట్రలు పన్నిన మేము అన్నదమ్మలు వల్లే కలిసి ఉంటాము రాంబాబు గుర్తుంచుకో చట్టాన్ని ఉల్లంఘిస్తూ పర్మిషన్ లేని ర్యాలీలు అందరిని రెచ్చగొట్టే పదజాలంతో ఈ వయసులో కూడా మట్లాడటం సరికాదు. పైపెచ్చు నిన్న నువ్వ మాట్లాడుతూ చెన్నరెడ్డి, ఆంధ్రుల దేవుడు ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత చంద్రబాబు ఉన్న సభలోఉన్న వ్యక్తిని అంటున్నవ రాంబాబు ఈ వయసులో నువ్వ మాట్లాడాల్సిన మాటలు ఇవేన అని తెలియజేసారు.ఇంకా అమృత్ మాట్లాడుతూ రాంబాబు నిజ జీవితం లో ఉన్నారో సినిమాల్లో ఉన్నారో అర్థం కాక సినిమా డయలాగ్స్ మాట్లాడుతున్నారు మీరు అంటేనే మా కాపు సోదరలు చీదరించుకుంటన్నారని అని అన్నారు.

ఇప్పటికైన పరిస్థితి మార్చుకోకపొతే ఇంకా తీవ్ర పరిణమాలు ఎదురుకొవాలసి వస్తుంది రాంబాబు .జెయిల్లో నువ్వ ఉంటే నిన్ను పరామర్శించకుండా జగన్ కాని మిగతా నాయకలు కాని మీ కూతుర్ని పరామర్శించడం దేనికి సంకేతం రాజకియంగా ఇంక నువ్వ పనికి రావు అని మీ నాయకుడు అనుకొని నిన్ను పక్కన పెట్టరా అని అడుగుతున్న అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పేరయ్య యాదవ్,కాపు యువనాయకులు ఏపూరి శ్యామ్,గుంటూరు మిర్చి యార్డ్ డైరెక్టర్ బత్తుల జాన్ సైదా,గుంటూరు జిల్లా తెలుగువిద్యార్థి ఉపాధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్, పెదకూరపాడు నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు పరిశ యువ గణేష్ ముదిరాజ్, ఎస్సీ నాయకులు నెలటూరి దాసు తదితరులు ఉన్నారు.

## అంశం: వందేమాతరం
## శీర్షిక: నిత్య నూతన గీతం


అక్షయ నవమి శుభ సందర్భంగా
వెలిసిన గీతం వందేమాతరం
దేశభక్తి భావన రగిలించె గీతం
వందేమాతరం
దేశస్వాతంత్ర సాధనకు నడుం కట్టి
గొంతు విప్పిన వారందరికీ స్ఫూర్తినిచ్చిన
గేయం వందేమాతరం.

బంకింమ్ చంద్ర చటర్జీ కలం నుంచి
జాలు వారిన అక్షర జ్ఞానం
వందేమాతర గేయం
భారతీయుడిగా పుట్టిన ప్రతివాడి గుండెల్లో
పలికిన ఘీంకారమే వందేమాతర గేయం

భారతమాత ముద్దుబిడ్డల భక్తిమంత్రం
బ్రిటిష్ వారి గుండెల్లో సింహ స్వప్నమై
నిలిచిన సమర నినాదమంత్రం

మనమంతా ఐక్యమత్యంతో ఉండాలని కోరుకునే అమృత గీతం.
భారతదేశ ఔన్నత్యాన్ని తెలిపే మధుర గీతం.

బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడిన
గేయం వందేమాతరం
భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి
స్ఫూర్తినిచ్చిన గేయం వందేమాతరం.



రచన: మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ
మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218

# నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే నక్క ఆనంద్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు వేమురు నియోజకవర్గం :** వేమురు నియోజకవర్గం కొల్లూరు మండలంపోతార్లంక గ్రామంలోని మల్లేశ్వర స్వామి ఆలయం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించబడిందిఈ సందర్భంగా నూతన పాలక మండలి చైర్మన్గా మోర్ల వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే పాలక మండలి సభ్యులు కూడా తమ పదవీ ప్రమాణాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నక్కా ఆనంద బాబు వేమూరు శాసన సభ్యులు హాజరై నూతన పాలక మండలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కొల్లూరు మండల పరిధిలోని కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే శ్రావణ్



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** గుంటూరు గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనం కార్యక్రమానికి ఆదివారం విచ్చేసిన ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు కి హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు తాడికొండ శాసన సభ్యుల తెనాలి శ్రావణ్ కుమార్

**ఫిబ్రవరి 22 క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుమల లడ్డూ వివాదంతో ఎటువంటి సంబంధం లేని హెరిటేజ్ కంపెనీపై వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రులు మండిపడ్డారు. మండలిలో వైసీపీ ఎమ్మెల్సీల తీరును తీవ్రంగా తప్పుపట్టారు. చెప్పులు వేసుకుని స్వామివారి పటాలను ఊరేగించి, దేవదేవుడికి అపచారం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం మంత్రులు విలేకరులతో మాట్లాడారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ హెరిటేజ్పై వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారంపై మండిపడ్డారు. లడ్డూ విషయంలో అత్యంత నీచమైన పాపంచేసి మళ్లీ సిగ్గూ.. లజ్జా లేకుండా వైసీపీ నేతలు ఎదురుదాడి చేస్తున్నారన్నారు. అప్పటి టీటీడీ చైర్మనే లడ్డూలో కల్తీ జరిగిందని చెబుతున్నా, సీబీఐ రిపోర్టు అంటూ ప్రజల్ని తప్పుదోవ పట్టించే దుర్మార్గ ప్రచారం చేస్తున్నారన్నారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ కౌన్సిల్లో వైసీపీ నేతలు వ్యవహరించిన తీరును ప్రజలందరూ గమనించాలని కోరారు. హిందూమతం, హిందువుల ఆచారాలు, దేవుళ్లపై జగన్మోహన్రెడ్డికి ఏమాత్రం విశ్వాసంలేదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్సీలు శాసనమండలిలో చెప్పులు వేసుకుని స్వామి చిత్రపటాలను ప్రదర్శించడం ద్వారా నీచ రాజకీయాలకు పాల్పడ్డారన్నారు. స్వామివారి చిత్రపటాలను అక్కడే చెల్లాచెదురుగా పడేసి వేంకటేశ్వరస్వామిని అవహేళన చేయడం క్షమార్హం కాదన్నారు. స్వార్థ రాజకీయాల కోసం వైసీపీ నాయకులు వేంకటేశ్వరస్వామిని వాడుకోవడం సిగ్గుచేటని మంత్రి డీఎ?సబీవీ స్వామి మండిపడ్డారు. దేవుడితోపెట్టుకుంటే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో ఎమ్మెల్యేలు ఉగ్ర నరసింహారెడ్డి, దామచర్ల జనార్దన్తో కలిసి మంత్రి విలేకరులతో మాట్లాడారు.వైసీసీ హయాంలో జగన్ తన చిన్నాన్నను టీటీడీ చైర్మన్గా నియమించి అనేక అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో టీటీడీలో జరిగిన అక్రమాలు అన్నీ ఇన్నీ కావని దుయ్యబట్టారు. వైవీ సుబ్బారెడ్డి పీఏ అప్పన్న అకౌంట్లోకి రూ.4.69 కోట్లు ఎలా వచ్చాయో చెప్పాలని మంత్రి డి మాండ్ చేశారు. తిరుమల వేంకటేశ్వర స్వామివారి దర్శనానికి వెళితే డిక్లరేషన్ ఇవ్వాల్సి వస్తుందన్న సాకుతో.. దర్శనాన్నే మానుకున్న జగన్రెడ్డికి తిరుమల ఊసెత్తే అర్హత లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో ఆయన మాట్లాడారు. అధికారం కోల్పోయిన ఈ 18 నెలల కాలంలో జగన్రెడ్డి ఒక్కసారి కూడా స్వామిని దర్శించుకోలేదన్నారు. స్వామి వారికి తాను చేసిన అపకారం... అపచారం గుర్తొచ్చే జగన్ దర్శనానికి వెళ్లడం లేదన్నారు. చట్టసభల్లో దేవదేవుడిని అవమానించేలా వ్యవహరించిన జగన్రెడ్డికి తగిన గుణపాఠం తప్పదని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేవస్థానం మాడ వీధుల్లో చెప్పులేసుకుని తిరిగిన వ్యక్తి జగన్రెడ్డి అన్నారు. చట్టసభల్లోకి వేంకటేశ్వరస్వామి ఫొటోలు తీసుకొచ్చి రాజకీయం చేయాలని ప్రయత్నం చేశారన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ ఐదేళ్లలో టీటీడీ నిధుల్ని తిరుపతి కార్పొరేషన్కు డైవర్ట్ చేసుకున్నారన్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ రాములవారి ప్రసాదానికి కూడా కల్తీ లడ్డూలే పంపించారని, ప్రధాన మంత్రికి కూడా కల్తీ లడ్డూలే పెట్టారన్నారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ జగన్రెడ్డి అరాచకాలు అన్నీ బయటపడటంతో తప్పించుకునేందుకు హెరిటేజ్పై నిందలేస్తున్నారన్నారు. హిందువుల మనోభావాలను వైసీపీ దెబ్బతీస్తున్నదని ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. నెల్లూరులో ఆదివారం జరిగిన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవుడితో కూడా రాజకీయాలు చేసే వైసీపీ నేతల వైఖరిని ఖండిస్తున్నామన్నారు. హిందూ ధర్మానికి వ్యతిరేకంగా వైసీపీ చేసే కార్యక్రమాలను కూటమి నాయకులు ప్రజలకు తెలియజేయాలన్నారు. వైసీపీ డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నదని మండిపడ్డారు.ఆంధ్రప్రదేశ్లో విచిత్రంగా నెయ్యిపై కథ నడుస్తోందని, స్వచ్ఛమైన పాల నుంచి నెయ్యి తయారవుతుందని అందరికీ తెలిసిందేనని, ఈ విషయం మరిచిపోయేలా గత పాలకులు వ్యవహరించారని గోవా గవర్నర్, మాన్సాస్ చైర్మన్ అశోక్ గజపతిరాజు విమర్శించారు. విజయనగరం కోటలో ఆదివారం ఆయన మాట్లాడారు. నెయ్యి సరఫరా విషయంలో గత పాలకులు అనాలోచితంగా వ్యవహరించారని ధ్వజమెత్తారు. ఆ ప్రభుత్వ హయాంలో ఎంతోమంది బాలలు బడి బయట ఉండిపోయారని, ఇందుకు కారణం ఆ ప్రభుత్వ విధానాలేనని అన్నారు. గత పాలకులు మాన్ష?స్పై కక్ష గట్టారని, ఉద్యోగులకు జీతాలు అందని పరిస్థితి తీసుకువచ్చారన్నారు.

## మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గారికి నివాళులర్పించిన వైసీపీ నాయకులు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ నాగూర్ భాషా ఆధ్వర్యంలో సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి , గుంటూరు జానీ , తుమ్మల వెంకటేశ్వర్లు , గని , సయ్యద్ గోరా, కాసిం గారు, షరీఫ్ రోహిత్ భాష , రసూల్ , అబ్దుల్ రహీం , కరిముల్లా , నాగులు, మస్తాన్, వలి , వలి , తదితరులు పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లి నీ దర్శించుకున్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** రాజుపాలెం మండలం రాజుపాలెం గ్రామంలో అంకమ్మ తల్లి తిరుణాల మహోత్సవ కార్యక్రమంలో ఆదివారం పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదము స్వీకరించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ కార్యక్రమంలో నాయకులు మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు జడ్పీటిసి దొంతి రెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి, బాసు లింగారెడ్డి , రెడ్డిగూడెం భాష , కమల భాషా , వేల్పుల వెంకటేశ్వర్లు , బొత్తుల శివయ్య ,ఆదినారాయణ , బిట్రా రాజశేఖర్ గారు, భక్కి సాదుల్ల , నరసింహరావు , పొత్తూరి రామకృష్ణ ,వెంకటప్పయ్యా , స్వామి , షేక్ సుభాని , సైదా , యామర్తి సురేష్ , నీలం వెంకయ్య , నల్లగొర్ల సురేష్ , గురవయ్యా , వేపూరి శ్రీను గారు, బత్తుల నాగరాజు , గల్లా ప్రభాకర్, గోదాపాటి వీర రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.


## వివాహ వేడుకలో పాల్గొన్న చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి లి.!!



**పెద్దవడుగూరు,క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్**నేడు పెద్దవడుగూరు, మండలం చిన్నవడుగూరు, గ్రామం రాజ కాలనీకి చెందిన హనుమంతు కుమార్తె వివాహవేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దవడుగూరు, మండల నాయకుడు చిన్నవడుగూరు, దివాకర్ రెడ్డి, అలాగే పెళ్లి కానుకగా 45,999 రూపాయలు అందజేయడం జరిగింది....

## ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు






**ప్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తుళ్లూరు న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ తమ స్వగ్రామం పెదపరిమి గ్రామంలో జరిగిన శ్రీ సీతారామచంద్రస్వామి నూతన ఆలయ ప్రతిష్ట సందర్భంగా విచ్చేసిన మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు , తాడికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ , భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ విచ్చేసిన సందర్భంగా వారికి స్వాగతం పలికి సత్కరించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ .

## సీతారామాలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న శంకర్రావు దంపతులు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తుళ్లూరు న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు స్వగ్రామం గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం తుళ్ళూరు మండలం పెదపరిమి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ప్రతిష్ట మహోత్సవం మరియు ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నంబూరు శంకరరావు వారి సతీమణి నంబూరు వసంత కుమారి మరియు కుటుంబ సభ్యులు . ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బాపట్ల పార్లమెంట్ నూతన కార్యాలయ శంకుస్థాపన కమిటీ ప్రమాణ స్వీకారం





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బాపట్ల జిల్లా :** జిబిసి రోడ్, కొత్త కంకటపాలెం డెఫ్ ఒ డం స్కూల్ ప్రక్కన బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ నూతన కార్యాలయ భవన నిర్మాణ శంకుస్థాపన మరియు బాపట్ల పార్లమెంట్ నూతన కమిటీ ప్రామాణ స్వీకార మహోత్సవం ఘనంగా ఆదివారం నిర్వహించబడిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు

బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, గృహ నిర్మాణ శాఖ ఒ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్

ఎమ్మెల్సీ, 3వ జోన్ ఇన్‌ఛార్జ్ వేపాటి చిరంజీవిరావు

బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.యన్. విజయ్ కుమార్


పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వేమూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు పార్టీ బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతం మరియు ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం బాపట్ల పార్లమెంట్ పరిధిలో పార్టీకి నూతన ఉత్సాహాన్ని నింపిన ఘట్టంగా నిలిచింది.

## చంద్రబాబుతో డైనమాటిక్ టెక్నాలజీస్ ప్రతినిధుల సమావేశం



ఆంధ్రప్రదేశ్‌లో ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై ప్రముఖ సంస్థ డైనమాటిక్ టెక్నాలజీస్ ఆసక్తి కనబరిచింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆయన క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. డైనమాటిక్ టెక్నాలజీస్ లిమిటెడ్ చైర్మన్ ఉదయంత్ మల్హోత్రా నేతృత్వంలోని బృందం ఈ భేటీలో పాల్గొంది.ఈ సందర్భంగా ఏవియేషన్, డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో తమ సంస్థ కార్యకలాపాలు, అనుభవాన్ని వివరిస్తూ ప్రతినిధులు సీఎంకు ప్రజంటేషన్ ఇచ్చారు. ముఖ్యంగా రక్షణ రంగంలో తమకున్న నైపుణ్యాన్ని వారు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాలకు ఉన్న అపార అవకాశాలను, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను, విధానాలను వారికి తెలిపారు.ఈ సమావేశంలో డైనమాటిక్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ పి. చలపతి, డైరెక్టర్ అహిల్యా మల్హోత్రా, సీఈఓ ఆండ్రియా మిలానీ, యూరప్ కార్యకలాపాల సీనియర్ ఎగ్జిక్యూటివ్ క్రిస్టినా లిడేగార్డ్ పాల్గొన్నారు. ప్రభుత్వ పక్షాన పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.